# పోర్టు అధారిటీని సందర్శించిన డా॥ పి.పి. వావా






**విశాఖపట్నం, న్యూస్‌విజన్:** నేషనల్ కమీషన్ ఫర్ సఫాయి కర్మచారి గౌరవ సభ్యులు డా పి.పి. వావా శనివారం విశాఖపట్నం పోర్టు అధారిటీని సందర్శించారు. పోర్టు డెప్యూటీ చైట్కర్ పర్సన్ శ్రీ దుర్గేష్ కుమార్ దూబె గౌరవ సభ్యుడు మరియు టీంకు సాదర స్వాగతం పలికారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలు, ఎగుమతులు, దిగుమతులు, యాంత్రీకరణ, మౌలిక వసతులు, ఆర్థిక స్థితిగతులు వంటి అంశాలను డిప్యూటీ చైర్ పర్సన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.

డిసెంబర్ 2021లో పోర్టును సందర్శించిన సమయంలో లేవనెత్తిన అంశాల పురోగతిపై గౌరవ సభ్యులు డా పిపి వావా రివ్యూను నిర్వహించారు. పోర్టులో సఫాయి కర్మచారీల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా డిప్యూటీ చైర్ పర్సన్ గౌరవ సభ్యునికి వివరించారు. క్రమానుగత ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత రక్షణ కోసం ఇస్తున్న వస్తువులు వంటి అంశాలతో పాటు గతంలో లేవనెత్తిన అంశాలను పూర్తిగా అమలు చేసినట్లు డెప్యూటి చైర్ పర్సన్ వివరించారు. ఈ సందర్భంగా సఫాయి కర్మచారిల గుర్తింపు కార్డుపై వారికి సంబంధించిన పీఎఫ్, ఈఎస్ఐ నంబర్లను ముద్రించాలని గౌరవ సభ్యులు సూచించారు. పీఎం ఆయుష్మాన్ భారత్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీంలో సఫాయీ కర్మచారీలకు అవకాశం కల్పించేలా కృషి చేయాలని డా పిపి వావా సూచించారు.

ఈ సందర్భంగా ఈ నెల 23న విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023 రోడ్ షోలో పాల్గొనాల్సిందిగా పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీ దుర్గేష్ కుమార్ దూబే అహ్వాన పత్రికను డా పిపి వావాకు అందజేశారు. అక్టోబర్ 17 నుంచి 19 వరకూ ఢిల్లీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో సైతం పాల్గొనాలని ఈ సందర్భంగా డిప్యూటీ చైర్ పర్సన్ కోరారు. పోర్టులో సఫాయీ కర్మచారిలకు అందుతున్న వసతుల పట్ల డా పిపి వావా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ చైర్ పర్సన్ మరియు సెక్రెటరీ మరియూ సిబ్బందిని ప్రసంశించారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి శ్రీ వేణుగోపాల్ మీడియాకు వివరించారు.

# వీపీఏను సందర్శించిన డా. పి.పి.వావా

**విశాఖపట్నం జననేత న్యూస్:** నేషనల్ కమీషన్ ఫర్ సఫాయి కర్మచారి గౌరవ సభ్యులు డా పి.పి. వావా విశాఖపట్నం పోర్టు అధారిటీని సందర్శించారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె గౌరవ సభ్యుడు, టీంకు సాదర స్వాగతం పలికారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలు, ఎగుమతులు, దిగుమతులు, యాంత్రీకరణ, మౌలిక వసతులు, ఆర్థిక స్థితిగతులు వంటి అంశాలను డిప్యూటీ చైర్మన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. డిసెంబర్ 2021లో పోర్టును సందర్శించిన సమయంలో లేవనెత్తిన అంశాల పురోగతిపై గౌరవ సభ్యులు డా పిపి వావా రివ్యూ నిర్వహించారు. పోర్టులో సఫాయి కర్మచారీల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా డిప్యూటీ చైర్మన్ గౌరవ సభ్యునికి వివరించారు. క్రమానుగత ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత రక్షణ కోసం ఇస్తున్న వస్తువులు వంటి అంశాలతో పాటు






గతంలో లేవనెత్తిన అంశాలను పూర్తిగా అమలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సఫాయి కర్మచారిల గుర్తింపు కార్డుపై వారికి సంబంధించిన పీఎఫ్, ఈఎస్ఐ నంబర్లను ముద్రించాలని గౌరవ సభ్యులు సూచించారు. పీఎం ఆయుష్మాన్ భారత్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీంలో సఫాయీ కర్మచారీలకు అవకాశం కల్పించేలా కృషి చేయాలని దా పిపి వావా సూచించారు. ఈ సందర్భంగా ఈ నెల 23న విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023 రోడ్ షోలో పాల్గొనాల్సిందిగా పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే అహ్వాన పత్రికను దా పిపి వావాకు అందజేశారు. అక్టోబర్ 17 నుంచి 19 వరకూ ఢిల్లీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో సైతం పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. పోర్టులో సఫాయీ కర్మచారిలకు అందుతున్న వసతుల పట్ల దా పిపి వావా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ చైర్మన్, సెక్రటరీ సిబ్బందిని ప్రశంసించారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ మీడియాకు వివరించారు.